W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

29-7-2025







04

## ఎరువులు యూరియా కొరత లేదు

### జిల్లా కలెక్టర్ అనుదీప్

జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.

# సీతారామ అంచనాలకు సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్



02

ఖమ్మం మహా

## రూ 13,058 కోట్ల నుంచిరూ 19,325 కోట్లకు సవరించిన అంచనాలకు ఆమోదం

- సీఎం రేవంత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, మంత్రివర్గానికి ధన్యవాదాలు
- గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం
- సవరించిన అంచనాలతో మూడు జిల్లాలు 11 నియోజకవర్గాలకు లబ్ధి
- సాగులోకి 3,29,000 ఎకరాల కొత్త ఆయకట్టు
- 3,45,000 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు
- బీడు భూములన్ని సస్యశ్యామలం
- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సవరించిన అంచనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనకు సోమవారం క్యాబినేట్ ఆమోదం తెలిపింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.13,057 కోట్ల నుంచి రూ.19,325 కోట్ల వరకు అనుమతి అనుమతిస్తూ రేవంత్ రెడ్డి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మరో మూడు జిల్లాలలో గోదావరి జలాలు పరుగులు పెట్టనున్నాయి. ప్రధాన పంట కాలువలు అన్ని ఆధునీకరణ, మరమ్మత్తులు చేపట్టనున్నారు.



06

## పర్యాటక హబ్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లా

- టెంపుల్ టూరిజానికి సర్కార్ కసరత్తు
- టెంపుల్ టూరిజంకు కేరాఫ్‌గా భద్రాద్రి
- పటిష్ట ప్రణాళికలతో అభివృద్ధికి చర్యలు
- 500 ఎకరాల విస్తీర్ణంలో ఏకో టూరిజం
- సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల, జూపల్లి

తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచించాలని, రాష్ట్రానికి పర్యాటకంలో తలమానికంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.



06

## షటిల్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు గుండ్ల రాకేష్ మృతి

### హైదరాబాదులో ఘటన..

పార్థివదేహాన్ని చూసేందుకు భారీగా తరలివచ్చిన స్నేహితులు, బంధువులు.. అప్పటివరకు ఎంతో హుషారుగా ఆట ఆడిన యువకుడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి స్నేహితులు గమనించే లోపే ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణానికి చెందిన యువకుడు హైదరాబాదులో మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.



## స్థానిక ఎన్నికలకు సిద్ధం

05

- ప్రజా సమస్యలపై రాజీ లేదు
- ఇందిరమ్మ పథకంలో అవకతవకలపై మండిపడిన సిపిఐ నేతలు
- హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్
- సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దండి సురేశ్



## 204 మొక్కలను నాటిన సింగరేణి సిఎండి డైరక్టర్ బలరాం

06

వనమహొత్సవం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరాం కొత్తగూడెంలోని ఇల్లందు బంగ్లాస్ లో నూతనంగా నిర్మించిన ఎంఏ టైప్ నివాస గృహ సముదాయ ప్రాంగణంలో , సోమవారం మొక్కలను నాటారు.

FOLLOW: @ANNTELUGU
29-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సీతారామ అంచనాలకు సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్

## రూ 13,058 కోట్ల నుంచిరూ 19,325 కోట్లకు సవరించిన అంచనాలకు ఆమోదం

- సీఎం రేవంత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, మంత్రివర్గానికి ధన్యవాదాలు
- గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం
- సవరించిన అంచనాలతో మూడు జిల్లాలు 11 నియోజకవర్గాలకు లబ్ధి
- సాగులోకి 3,29,000 ఎకరాల కొత్త ఆయకట్టు
- 3,45,000 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు
- బీడు భూములన్నీ సస్యశ్యామలం
- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల



**ఖమ్మం, మహా:** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సవరించిన అంచనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనకు సోమవారం క్యాబినేట్ ఆమోదం తెలిపింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.13,057 కోట్ల నుంచి రూ.19,325 కోట్ల వరకు అనుమతి అనుమతిస్తూ రేవంత్ రెడ్డి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మరో మూడు జిల్లాలలో గోదావరి జలాలు పరుగులు పెట్టనున్నాయి. ప్రధాన పంట కాలువలు అన్ని ఆధునీకరణ, మరమ్మత్తులు చేపట్టనున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం కానుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయనిగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము నిలుస్తుందని, సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. మంత్రి తుమ్మల అడిగిందే తడువుగా సీఎం రేవంత్ రెడ్డి సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపి శరవేగంగా పనులు ప్రారంభించాలని సూచించారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం కానుంది.

### సీఎంకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శ్రేయస్సుకు రైతాంగ అభ్యున్నతికి, ప్రగతి కోసం కాంగ్రెస్ సర్కారు ప్రతినిత్యం పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను అడిగిన ప్రతి అంశాన్ని వెంటనే పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రైతన్నల శ్రేయసుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సవరించిన అంచనాలతో లక్షలాది ఎకరాల బీడు భూముల రూపు రేఖలు మారనున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతాయని ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తెలంగాణ చరిత్రలో అద్భుతాన్ని ఆవిష్కరిస్తుందన్నారు. పచ్చని పొలాలతో పరిడవిల్లే తెలంగాణకు సీతారామ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు.

### సీతారామ సవరించిన అంచనాలతో ప్రయోజనం....

ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 11 నియోజకవర్గాలు 31 మండలాల్లో 3,29,000 ఎకరాల కొత్త ఆయకట్టు మరియు 3,45,000 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు సాగుబడిలోనికి వస్తుంది. ప్రస్తుతం సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ 104 కిలోమీటరు వరకు పూర్తి చేశారు. సీతారామ ప్రాజెక్టు పరిధిలోని అన్ని పంట కాలువలు ఆధునికరణ మరమ్మత్తులు చేపట్టనున్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు, ఉమ్మడి జిల్లా కు త్రాగునీరు అందనుంది. పచ్చని పంట పొలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పైర్లతో కళకళలాడనుంది. సత్తుపల్లి ట్రంకు (టన్నెల్) , పాలేరు లింకు కాలువలో 60 కిలోమీటర్ల వరకు పూర్తి అయింది. మిగిలిన 125 కిలోమీటర్ల కాలువ పనులు పురోగతిలో ఉంది. ఇది ఏడాది కాలంలో పూర్తికానుంది.8 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ లు అన్నింటికీ టెండర్స్ పిలిచారు. దీనికి సంబంధించిన భూసేకరణ నిమిత్తము ఎల్ పి షెడ్యూల్స్ సంబందిత జిల్లా కలెక్టర్ ( ఖమ్మం , కొత్తగూడెం) పూర్తి చేయనున్నారు. దీనికి సంబంధించి గ్రామ సభలు మరియు ఎంజాయ్మెంట్ సర్వే పురోగతి దశలో ఉంది.

డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ భూసేకరణ పనులు, ఆరు నెలలలోగా నోటిఫికేషన్ స్టేజ్ లోకి వస్తాయి. వెంటనే కాలువల పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుంది. రెండు సంవత్సరముల కాలములో ఈ కాలువలు పూర్తి చేసేలా చర్యలు తీసుకొనున్నారు.

- ఈ సంవత్సరం జూన్ ఆఖరుకు రాబోయే ఖరీఫ్ సీజన్ లో 1,600 క్యూసెక్కులు నీరు విడుదల చేయడం జరుగుతుంది. దీని ద్వారా నాగార్జునసాగర్ ఆయకట్టు 1,21,000 ఎకరాలకు ఆయకట్టుకు , మరో 10,000 ఎకరాలు చిన్న నీటిపారుదల చెరువుల కు నీరు అందనుంది.
- ఈ ప్రాజెక్టుకు సవరించిన అంచనా మంజూరు చేయడం వలన ప్యాకేజీ 9 లో యాతలకుంట టన్నెల్ పూర్తి చేసి సుమారు 120 చెరువులకు డిసెంబర్ నెలలోగా నీరు ఇవ్వటం నిమిత్తము ప్రణాళికలు చేసి పనులు జరుగుచున్నవి.
- ఈ ప్రాజెక్టుకు సవరించిన అంచనా మంజూరు చేయడం వలన జూలూరుపాడు టన్నెల్ మొదలుపెట్టి త్వరగతిగా పూర్తి చేసి 2026 చివరి నాటికి పాలేరుకు నీటి సరఫరా చేయటం కొరకు ప్రణాళిక చేయడం జరిగింది.
- సీతారామ ప్రాజెక్టు మరియు సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు డిపిఆర్ కు సంబంధించి సెంట్రల్ వాటర్ కమిషన్ వారి నుండి సాంకేతిక సలహా కమిటీ అన్ని డిజైన్లకు అనుమతించింది.
- తద్వారా పూర్తి స్థాయిలో సాగునీటిని రైతాంగానికి అందించడం, పరిశ్రమలకు మరియు మిషన్ భగీరథ పథకము ద్వారా త్రాగు నీటిని అందించడం జరుగుతుంది.

## కొబ్బరికాయల వేలం వాయిదా



**కారేపల్లి,మహా:** మండల పరిధిలోని ఉసిరికా యల పల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోటమైస మ్మతల్లి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహిం చబోయే విజయదశమి ఉత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు వేలంపాట సోమవారం 28వ తేదీన నిర్వహించాలని భావించిన,కొన్ని అనివార్య కారణాల వలన మళ్ళీ వాయిదా పడింది. కొబ్బరికాయల అమ్మకం వేలంపాటను ఆగస్టు 7వ తేదీన తిరిగి నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కొండకింది వేణుగోపాలచార్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలంపాట ఇన్చార్జి పాపకొల్లు ఈఓ వి ఎల్ వి వెంకట్రావు,జూనియర్ అసిస్టెంట్ పగడాల మోహనకృష్ణ,పర్సా సాయి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

### కలెక్టర్ కు సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి వినతిపత్రం అందజేత



**కారేపల్లి,మహా:** కారేపల్లి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కు సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి సోమవారం వినతి పత్రం అందజేశారు. కారేపల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ప్రధాన డ్రైనేజ్ కాలువలకు,అనుసంధాన రోడ్డుకు వెళ్ళే డ్రైనేజీ కాలువలకు ఉన్న లింక్ వద్ద పూడిక కారణంగా పారుదల ఆగిపోయిందని, దాని కారణంగా ప్రధాన రహదారి డ్రైనేజీ కాలువలలో మురుగునీరు నిండిపోయి,రహదారులపై పొర్లడం వలన రహదారిపై మురుగునీరు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనుసంధాన రోడ్ల వద్ద పైపులు ఏర్పాటుచేయడం వలన డ్రైనేజీ మురుగునీటి సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ సమస్యను మూడు రోజుల్లో పరిష్కరించి సంబంధిత ఫోటోను తనకు పంపించాలని ఎంపిడిఓ రవీంద్రప్రసాద్ ను ఆదేశించారు.

## చేగొమ్మ సొసైటీ తనిఖీ



**కూసుమంచి, జులై 28, మహా:** కూసుమంచి మండలంలోని చేగోమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా నిల్వలను ఉంచాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఉదయం 8 గంటల నుండి ఎరువులను పంపిణీ చేయాలని సూచించారు. ఎరువుల విక్రయాన్ని పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని, రైతు వారీగా యూరియా విక్రయాలను నమోదు చేయాలని , రైతులకు కనపడే విధంగా ఎరువుల నిల్వల వివరాలను తెలుపుతూ స్టాక్ బోర్డును ప్రతిరోజూ ప్రదర్శించాలని తెలియజేశారు. ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని వారు సూచించారు.

## రాందాస్ మృతదేహానికి నివాళులు



**కారేపల్లి ,మహా:** సింగరేణి మండల పరిధిలోని సూర్యతండ మాజీ ఎంపీటీసీ భూక్య పార్వతీ వీరన్న ,మామ భూక్యా రాందాస్ నాయక్ ఈ రోజు గుండె పోటుతో మరణించారు వారి మృతదేహాని సందర్శించి పూలమాలలు ఏసి నివాళులర్పించారు భూక్యా పార్వతీ వీరన్న కుటుంబ సభ్యులను పరామర్శించి మన ధైర్యాన్ని కల్పించారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అధికారులు దృష్టి సారించాలని కోరుతూ బిజెపి మండల ఉపాధ్యక్షుడు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ కు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అధికారులు పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎంపీడీవో ను వారు కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో గ్రామాలలో పారిశుధ్య నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి పార్టీ సింగరేణి మండల ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్,ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్,సీనియర్ నాయకులు తురక నారాయణ, మండల ఉపాధ్యక్షులు ఈసం భాస్కర్,ఈసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బోడు పోలీస్ ఆకస్మిక వాహన తనిఖీలు



**టేకులపల్లి - మహా :** మావోయిస్టు వారోత్సవల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి ఎన్. చంద్ర భాను టేకులపల్లి సిఐ సత్యనారాయణ, సూచనల మేరకు బోడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ విధుల్లో భాగంగా బోడు ఏరియా, వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో వుంటూ , ఎవరి మీద అయినా అనుమానం కలిగిన అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపించిన సమాచారాన్ని పోలీసు వారికి తెలిపి పోలీస్ వారికి సహకరించగలరు బోడు ఎస్సై పొడిసెట్టి శ్రీకాంత్ అన్నారు.

# నాణ్యమైన గేదెల సేకరణ జరగాలి



**ఖమ్మం,మహా:** ఇందిరా మహిళా డెయిరీ లో భాగంగా లబ్ధిదారులకు అందించనున్న గేదెల నాణ్యతతో ఎటువంటి రాజీ లేదని, ఖచ్చితంగా నాణ్యమైన జాతీ, పాల దిగుబడి ఇచ్చే గేదెల సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ గేదెల సేకరణ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

# ఫీవర్ సర్వే, డ్రై డే కార్యక్రమాలపై సమీక్ష



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఆరోగ్య సంరక్షణ చర్యలపై మున్సిపల్ అధికారులు సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గారు, మెప్మా ప్రతినిధులు, యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్న ఈ సమావేశంలో ఫీవర్ సర్వేలు, డ్రై డే కార్యక్రమాలపై చర్చ జరిగింది. టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాల నిర్ధారణకు ప్రతి రోజు ఫీవర్ సర్వేలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి రోజూ "డ్రై డే" పాటించడం ద్వారా దోమల ఉత్పత్తిని తగ్గించి వ్యాధుల నివారణకు కృషి చేయాలని సూచించారు. ప్రతి విభాగంలో ఈ చర్యలు ఫలితాలను అందించేలా అమలు చేయాలని, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# సింగరేణి ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కూనంనేని భేటీ

- సంస్థ సిఎండి, డైరెక్టర్ పాతో నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ
- బస్టాండ్ నిర్మాణం, సిఎస్ఆర్ నిధులు, షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణంకు సహకరించండి
- ప్రతిపాదనలపై సానుకూల స్పందన లభించింది -ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 28 (మహా) :** సింగరేణి ఉన్నతాధికారులతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సోమావారం సంస్థ ప్రధానకార్యాలయం, కొత్తగూడెంలో భేటీ అయ్యారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, డైరెక్టర్ (పా) పోత్రు గౌతంతో కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై సుదీర్ఘంగా చర్చించారు. సింగరేణి సంస్థ నిర్వహణలో కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్ త్వరితగతిన అభివృద్ధి చేయాలని కోరారు. సిఎస్ఆర్ నిధులు పెద్దమొత్తంలో కేటాయించి నియోజకవర్గ పరిధిలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కార్పించాలని, జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం బస్టాండ్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రధాన సింగరేణి వైద్యశాలను కార్పొరేట్ స్థాయి వైద్యశాలగా అభివృద్ధి చేయాలనీ, వైద్యుల కొరతను నివారించడంతోపాటు నిపుణులైన వైద్యులను నియమించాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారు నివసించే క్వార్టర్లలో సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు లీజులో ఉన్న స్థలాలను కేటాయించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అందేలా చెర్యలు తీసుకోవాలని, నిబంధన ప్రకారం వారికి సౌకర్యాలు కల్పించేందుకు తగిన ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సంస్థ ఉన్నతాధికారులతో చేర్చలు జరిపామని ప్రధానంగా సిఎస్ఆర్ నిధులు, నూతన బస్టాండు నిర్మాణం, కూరగాయల మార్కెట్ సమీపంలోని సంస్థ కాంప్లెక్ నిర్మాణం, సంస్థ కార్మికుల సంక్షేయం, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చేర్చించామని, అధికారులు సానుకూలంగా స్పందించారని కూనంనేని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు వున్నారు.

# పోడుపై హక్కు కల్పించి కేసు ఎత్తివేయాలి




**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మాణిక్యారరావఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడుదారులకు హక్కులు కల్పించటంతో పాటు వారిపై ఫారెస్టు అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని గ్రీవెన్స్‌లో అధికారులను కోరారు. సోమవారం సింగరేణి మండల కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డే వ్యవసాయకార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడుదారులు వినతిపత్రం అందజేశారు. ప్లాంటేషన్ వేయటానికి తమ పోడును ప్రత్యామ్నాయం చూపుతామని తీసుకున్నారని మూడేండ్లు వేచిచూచిన ప్రత్యామ్నాయంగా పోడు ఇవ్వలేదని వినతిలో తెలిపారు. తమ పోడు తామే సాగు చేసుకుంటుండగా సాగుదారులు, ప్రజాసంఘాల నాయకులపై ఫారెస్టు అధికారులు పిర్యాదు చేయగా దానిపై ఎలాంటి విచారణ చేయకుండా కేసు నమోదు చేసినట్లు వినతిలో తెలిపారు. పోడుదారులు పెట్టిన కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పోడు సాగే జీవనాధారంగా జీవిస్తున్న పోడుదారులకు న్యాయం చేయాలనికోరారు. డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన వారిలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, తలారి దేవప్రకాశ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, పోడుదారులు కరపటి అరుణ, సీహెచ్.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**తల్లాడ, జులై,28,( మహా):** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సోమవారం గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు వీధి వీధిని శుభ్రం చేశారు. అసలే సీజనల్ కాలం కావడంతో ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుద్ధ్యన్ని మెరుగుపరుస్తున్నారు. మురికి నీరును తొలగించడంతోపాటు బ్లీచింగ్ చల్లటం, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్నారు. గ్రామ సెక్రటరీ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందునా ముందస్తుగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎరువులు, యూరియా కొరత లేదు

ఖమ్మం, మహా: జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. సింగరేణి మండలం, కారేపల్లి లోని విశాల సహకార పరపతి సంఘం ఫెర్టిలైజర్స్ సేల్ పాయింట్ కేంద్రంను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా ఇస్తున్నారో పరిశీలించి వారి భూమి వివరములను లెక్క చూశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు రైతుల పక్షంగా పనిచేస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయవలెనని అధికారులను ఆదేశించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణీ చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, యూరియాకు ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని తెలిపారు. ఆగస్టులో కూడా మనకి యూరియా సరఫరా ఉంటుందని, కాబట్టి రైతులు కావాలసిన దానికంటే ఎక్కువగా యూరియాని ప్రస్తుతం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాకి కావల్సిన యూరియాను డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికార యంత్రాంగం, ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయిలో మాట్లాడి సరఫరా చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎరువుల లభ్యత ప్రతిరోజు ట్రాక్ చేస్తున్నామని, ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల పైగా యూరియా అందుబాటులో ఉందని, మరో 2500 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, ఆగస్టు వరకు అవసరాలకు యూరియా సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు నెల అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అదనపు యూరియా అలాట్మెంట్ చేయాలని ప్రభుత్వం ను కోరామని తెలిపారు. ప్రతి సేల్ ఆన్ లైన్ ద్వారా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు, ఎరువులు ప్రక్కదోవ కాకుండా గట్టిగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని వివరించారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు టోల్ ఫ్రీ నెం. 1077 కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.



## కొత్త రేషన్ కార్డుల జారీ సాహసోపేత నిర్ణయం

భద్రాద్రి కొత్తగూడెం జూలై 28 (మహా) : ఎన్నికల హామీ మేరకు తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నం బియ్యం పంపిణీ పథకం అమలు చేయడాన్ని హర్షిస్తున్నామని, సన్నబియ్యం నాణ్యతను మరింత పెంచి పేదలు కడుపునిండా తిండి తినేలా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలానికి సంబందించిన లబ్ధిదారులకు మంజూరైన 184 తెల్లరేషన్ కార్డులకు సోమవారం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమం లో అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశం లో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, కొత్త రేషన్ కార్డుల జారీతో చేతులు దులుపుకుంటే సరిపోదని, తక్షణమే బియ్యం కేటాయింపు జరగాలన్నారు. ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని నిత్యావసరాల పంపిణీ చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 8000మంది కుటుంబ సభ్యుల చేర్పింపుతో 4500 కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు పాత రేషన్ కార్డుల్లో 8000 మంది చేర్పింపు జరిగిందని తెలిపారు. కార్డుల ప్రక్రియ నిత్య ప్రక్రియలా కొనసాగేలా ప్రభుత్వం పై వత్తిడి తెస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన ప్రతి పెద్దకుంటుంబానికి అందేలా చొరవతీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, డిఎస్ఓ రుక్మిణి, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ తహసీల్దార్లు శిరీష రామకృష్ణ, ప్రసాద్, ఎంపిడివోలు అంకుబాబు, సుభాషిణి, భారతి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, హన్మంతరావు దస్రు, కుమారి హన్మంతరావు, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మిపతి, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, పొలమూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, చింతలపూడి శేఖర్, ధర్మారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.




## మాభూమి ఆక్రమణలకు గురైందని ఆదివాసి రైతు ఫిర్యాదు

కారేపల్లి, మహా: మా స్వాధీనంలో ఉన్న సాగు భూమి ఆక్రమణలకు గురైందని సింగరేణి మండలం రెవిన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోలేదని తెలుపుతూ అధికారులు మా భూమిని సర్వే చేపించి పరిష్కరించాలని పోలంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన రైతు ఈ సం చరణ్ కుటుంబ సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ మా కుటుంబానికి చెందిన ఈసం ప్రవీణ ఈసం శివకుమార్ ఈసం రమేష్ ఈసం సావిత్రి ల పేరు మీద తలా రెండు ఎకరాలకు సంబంధించి ధరణి పట్టాదార్ పాస్ పుస్తకం లభించింది. అయితే మా భూమి ప్రక్కనే ఉన్న వ్యక్తి సుమారు రెండు ఎకరాలు ఆక్రమించి చుట్టూ పెన్షన్ వేశాడని ఈ విషయమై కారేపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. దీనికి సంబంధించి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన కారేపల్లి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా మేము మా సమస్యను విన్నవించుకునేందుకు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లామని తెలిపారు.



## తల్లాడలో ప్రజావాణి కార్యక్రమం

తల్లాడ, జూలై, 28, (మహా): తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు హాజరయ్యారు. మండలంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో భూభారతికి సంబంధించిన వినతి పత్రాలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. భూభారతి సమస్యలను దశలవారీగా పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## యనకంటి రవికాంత్ మృతిపై అనుమానం

టేకులపల్లి - మహా : టేకులపల్లి మండలం సినిమా హాల్ బజార్ కి చెందిన వ్యక్తి మృతి పై అనుమానం ఉందని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం యనగంటి రవికాంత్ తండ్రి అర్జున్ రావు వయసు 35 సంవత్సరాలు ఆదివారం సాయంత్రం సుమారు నాలుగున్నర గంటల సమయంలో తన స్నేహితుల ఫోన్ మేరకు బయటికి వెళ్లాడని తిరిగి సుమారు 6:30 గంటల సమయంలో ఇంటికి వచ్చి తన రూమ్ లో పడుకున్నాడని రవికాంత్ భార్య మనీ వెళ్లి చూడగా రవికాంత్ నోటి నుంచి నురగ వస్తుందని అది గమనించిన రవికాంత్ భార్య తన మామ అర్జున్ రావు కి చెప్పగా వెళ్లి చూడగా కళ్ళు తెలేసి ఉన్నాడని హాస్పిటల్ కి తీసుకు వెళ్లే లోపే మరణించాడని ఈ విషయంపై అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు



## గోపిశెట్టి వెంకటేశ్వర్లను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

తల్లాడ, జూలై, 28, ( మహా ): ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, శీలం కోటారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా ఉన్నారు.



# సత్తుపల్లిలో ట్రాఫిక్ సమస్యలపై ఎమ్మెల్యే స్పందన



**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ ఇబ్బందులపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం స్వయంగా సమీక్ష చేశారు. బస్టాండ్ ఇన్ గేట్ ప్రాంగణం నుండి ట్రాఫిక్ సిగ్నల్ వరకు జరిగే ట్రాఫిక్ జాములు, వాహన ప్రమాదాల స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే ఫోన్‌లో సంప్రదించిన ఆమె, ట్రాఫిక్ సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడకుండా రోడ్ల పరిమితిని బట్టి పార్కింగ్, డైవర్జన్, ట్రాఫిక్ సిగ్నల్ వాడకాన్ని పునఃసంఘటించాలని సూచించారు. ఎమ్మెల్యే ఈ వేగవంతమైన స్పందనకు సత్తుపల్లి పట్టణ ప్రజలు, వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు. సమస్యలపై స్పందించి వెంటనే చర్యలు చేపడుతున్న ప్రజాప్రతినిధిగా ఆమెపై ప్రజలలో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది.

## దారపాడు - కిష్టారం రోడ్డు నిర్మాణం ఎప్పుడో



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయతీ దారపాడు కాలనీ నుంచి కిష్టారం రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రోడ్డును పరిశీలించారు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... రెండు గ్రామాల కలిపే రోడ్డు మార్గం పట్ల ఏళ్ల తరబడి రోడ్డు లేక కొత్తూరు ధారపాడు ప్రజలు అవస్థలు పడుతున్నారు గిరిజన ప్రజలకు రోడ్డు నిర్మాణ అవుతుందని ఆశలు అడియాశలు చేశారని విమర్శించారు కోయగూడెం ఓసి ప్రభావిత గ్రామాల అభివృద్ధికి డిస్టిక్ మినరల్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండలంలో విష జరాల ప్రబలుతున్నాయని గ్రామాల్లో వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు డెంగ్యూ దోమకాటు చర్యలు చేపట్టాలని కూడా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇజం నరసింహారావు మండల కమిటీ సభ్యులు కడుగుల వీరన్న కొత్తూరు గ్రామస్తులు ముత్తయ్య జర సమ్మయ్య వీరప్ప బుచ్చయ్య వీరప్ప స్వామి మల్లేష్ నాని శేఖర్ ఎల్బోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ర్యాలీని జయప్రదం చేయండి



**నేలకొండపల్లి, జులై 28 మహా :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పర్యటన సందర్భంగా చేపట్టిన ర్యాలీ ని జయప్రదం చేయాలని బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ కోరారు. మండల కేంద్రం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఖమ్మం జిల్లా పర్యటన కు వస్తున్న సందర్భంగా నాయకన్గూడెం వద్ద నుంచి కార్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం పట్టణంలో కాల్వ ఒడ్డు నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సప్తపది ఫంక్షన్ హాలులో నిర్వహించే సమావేశం లో బూత్ అధ్యక్షులు తప్పకుండా పాల్గొనాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సూరేపల్లి -జ్ఞానరత్నం. యం.గోవిందరావు. కల్యాణం నాగేశ్వరరావు. కొండా హర్ష తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష సమయంలో విద్యార్థిని మృతి

**ఖమ్మం రూరల్, మహా:** పదో తరగతి చదువుతున్న ఓ గిరిజన బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా రూరల్ మండలంలో కలకలం రేపుతోంది. విద్యార్థిని పరీక్షల సమయాన హఠాత్తుగా అస్వస్థతకు గురై మృతి చెందడంతో పాఠశాల వర్గాలు, తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం

- ప్రజా సమస్యలపై రాజీ లేదు
- ఇందిరమ్మ పథకంలో అవకతవకలపై మండిపడిన సిపిఐ నేతలు
- హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్
- సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దండి సురేశ్





**కొణిజర్ల, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే తమ బలమని, సిపిఐ శ్రేణులు ఇప్పటికే సిద్ధమయ్యాయని సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ దండి సురేశ్ స్పష్టం చేశారు. కొణిజర్ల మండల కేంద్రంలో జరిగిన విస్తృత స్థాయి సిపిఐ మండల సమితి సమావేశంలో ఆయన పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ సమావేశాన్ని అధ్యక్షత వహించిన సీనియర్ నాయకుడు కామ్రేడ్ వెంపటి పరశురాములు నేతృత్వంలో, "దొండపాటి వెంకయ్య భవన్" వేదికగా నిర్వహించారు. ఈ సందర్భంగా దండి మాట్లాడుతూ, "కమ్యూనిస్టులు అంతరించిపోయారంటున్నవారు గడచిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు గమనించాలి. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో సిపిఐ పాత్రను మరువలేం" అన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లపై వ్యతిరేక స్వరం

ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అవకతవకలు తీవ్రంగా చర్చనీయాంశమయ్యాయి. పథకం లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయడంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని సిపిఐ ఆరోపించింది. "ఇళ్లు లేని నిరుపేదలు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు. కానీ, కమిటీల్లో కొంతమంది సభ్యులు అవినీతికి పాల్పడుతున్నారు. ఇది ప్రభుత్వానికి, శాసనసభ్యులకే అప్రతిష్టను తెస్తోంది," అని దండి విమర్శించారు. అర్హులకు తక్షణమే ఇళ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### పజా సమస్యలపై రాజీ లేదు

సిపిఐ మిత్రపక్షంగా ఉన్నా, ప్రజా సమస్యల విషయంలో ఏ దరిమిలా రాజీ పడబోమని ఆయన స్పష్టం చేశారు. "హామీల అమలులో ప్రభుత్వ తాత్సారం అన్యాయమే. ప్రజలకు న్యాయం కోసం క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తున్నాం. అది ఇక ఇన్నోసెంట్ గా ఉండదు," అని హితవు పలికారు.

### భగ్గుమన్న సిపిఐ నేతలు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేంద్ర రెడ్డి, మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు మాట్లాడుతూ, "రైతు బంధు, రైతు ఋణమాఫీ వంటి హామీలు పూర్తిగా అమలుకాలేదు. రైతులను మోసం చేసిన ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన డబ్బులు ఇవ్వకపోవడం వల్ల పలు కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### పార్టీ విస్తరణ, ఉద్యమ బలోపేతానికి పిలుపు

పార్టీ కార్యకలాపాలను గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని, విస్తరణకు కార్యశీల చర్యలు తీసుకోవాలని నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దొండపాటి రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, స్వర్ణ రమేష్, మణిగ కోటేశ్వరరావు, పాపగంటి సుదర్శన్, పీవీ రావు, వేములకొండ రమేష్, గుణగంటి సరోజిని తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ... గుడిసెల ఏర్పాటు..!



**నేలకొండపల్లి, జులై 28 మహా:** ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు ఏర్పాటు చేయటంతో అధికారులు తొలిగించే క్రమంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కట్టుకొమ్మతండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సోమవారం కొంత మంది గుడిసెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు ఘటనా స్థలం కు చేరుకుని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆరుపులు, కేకలతో ఆందోళనకారులు అడ్డుతగిలారు. గుడిసెలను తొలిగిస్తే ఆత్మహత్యలు చేసుకుంటామని బెదిరించారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గతంలో బీ.వెంకటేశ్వర్లు అను అతనికి పట్టాను అందించారని బాధితుడు తెలిపారు. కానీ ఆ స్థలం ను అంగన్వాడీ. కేంద్రం తో పాటు పంచాయతీ భవనం కు కేటాయించాలని అధికారులు పేర్కొంటున్నారు. దాదాపు మూడు గంటల పాటు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులతో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవి చర్చలు నిర్వహించారు. తాత్కాలికంగా గుడిసెల ఏర్పాటు ను నిలిపివేయాలని సూచించటంతో ఆందోళనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక హబ్‌గా ఉమ్మడి ఖమ్మం



**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచించాలని, రాష్ట్రానికి పర్యాటకంలో తలమానికంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి.వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని,ఎకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రులు ఆదేశించారు. నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్ ప్రాంతాలలో విస్తృత అభివృద్ధికి ప్రణాళికలు రచించాలన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా అన్ని హంగులతో భక్తి భావం ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, తల్లాడ మండలంలో కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కును నూతన హంగులతో పచ్చదనం, ఆధునిక వసతులు కల్పించాలని సూచించారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే నగరానికి మణిహారంగా నిలవాలన్నారు. ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను త్వరితగతిన నిర్మించేందుకు ప్రతిపాదనలను మరియు నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. తెలంగాణ పర్యాటక రంగానికి భద్రాద్రి రామలయం తలమానికంగా నిలిచేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో టూరిజం అభివృద్ధి కోసం తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటించేలోగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్ అటవీ ప్రాంతంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్‌ని అందుబాటులోకి తీసుకురా వాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎండీ, టూరిజంను మంత్రులు ఆదేశించారు.

# ‘గృహపట్టా’ తన పేరుపై మార్పించండి



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 28 (మహా):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఇల్లందుకు చెందిన పోకల రాధ తన తల్లి పోకల కోటమ్మ, పేరు మీద గతంలో గృహపట్టా మంజూరయ్యిందని, (పట్టా నంబర్: 211). ప్రస్తుతం తన తల్లిదండ్రులు ఇద్దరూ మరణించగా, ఒంటరిగా ఉన్న తనను వారసురాలిగా గుర్తించి, వారసత్వ చట్ట ప్రకారం తమ ఇంటికి సంబంధించి గృహ పట్టాను తన పేరుపై మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, తగిన చర్యలు నిమిత్తం ఇల్లందు తహసీల్దార్‌కు ఎండార్స్ చేసారు. టేకులపల్లి మండలానికి చెందిన వాంకుడోత్ అశోక్ తాను బిఎస్సి అగ్రికల్చర్ పూర్తి చేసి ఉన్నానని జిల్లాలోని ఏటీఎంఎ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ)లో ఔట్సోర్సింగ్ పరిధిలో ఒక పోస్టుని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

## చేగొమ్మలో పర్యటించిన ఎన్ఎల్ఎం కేంద్ర బృందం సభ్యులు



**కూసుమంచి, జూలై 28, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, చేగొమ్మ గ్రామంలో ఎన్ఎల్ఎం కేంద్ర బృందం సభ్యులు డి.డి. గరుడ, ఎన్. అశ్విని గోపాల్ సోమవారం పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎలా అమలు అవుతున్నాయనే అంశంపై కేంద్ర బృందం సభ్యులు చేగొమ్మలో పర్యటించారు. పలు పథకాలు అమలతీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో, డ్వాక్రా మహిళలతో, గ్రామ సంఘం సభ్యులతో వారు మాట్లాడి పథకాల గురించి చర్చించారు.. గ్రామ సంఘాల రిజిస్టర్లు, ఉపాధిహామీ 7 రిజిస్టర్లు, గ్రామ పంచాయతీ రిజిస్టర్లు పరిశీలించడం జరిగింది. అనంతరం వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పించన్లు, వికలాంగుల పెన్షన్ సభ్యులతో ఈ పథకం గురించి చర్చించారు. గ్రామ పంచాయతీలో అంగన్ వాడి టాయిలేట్, ఎవెంన్యూ ప్లాంటేషన్, ఫీల్డ్ చానల్ పూడికతీత, క్యాటిల్ షెడ్, నర్సరి, సీసీ రోడ్ల పనులను పరిశీలించడం జరిగింది.

## 204 మొక్కలను నాటిన సింగరేణి సిఎండి డైరక్టర్ బలరాం



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 28 (మహా):** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కొత్తగూడెంలోని ఇల్లందు బంగ్లాస్ లో నూతనంగా నిర్మించిన ఎంఏ టైప్ నివాస గృహ సముదాయ ప్రాంగణంలో , సోమవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ , వన మహోత్సవం లో భాగంగా మరియు సింగరేణిలో కూడా మనం పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రతీ అడుగు పచ్చదనం అనే నినాదంతో సమీప గ్రామాలలో, మైన్లు మరియు డిపార్ట్మెంట్లలో అలాగే ఓబి డంప్ లలో మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యం పాటిస్తున్నామని అన్నారు.

## షటిల్ ఆడుతూనే శ్వాస ఆగింది



**ఖమ్మం, మహా:** నగరంలోని నాగోల్ ఇండోర్ స్టేడియంలో సోమవారం చోటుచేసుకున్న విషాద సంఘటన కలచి వేసింది. 25 ఏళ్ల యువకుడు గుండ్ల రాకేష్ షటిల్ ఆడుతుం డగా గుండెపోటుతో కుప్పకూ లిపోయి మృతి చెందాడు. శరీరాన్ని కదలకుండా కుప్పకూలి పడిపోవడం చూసిన స్నేహితులు వెంటనే అతడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. రాకేష్ స్వస్థలం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం. అక్కడి మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లుకు కుమారుడు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఉద్యోగ బాధ్యతల నిమిత్తం నగరానికి వచ్చిన రాకేష్, తీరిక సమయంలో క్రీడలను ప్రీతిపాత్రంగా చేపడుతూ, ఫిట్‌నెస్‌పై ఎంతో శ్రద్ధ చూపించేవాడు. ఆ దిశగా సోమవారం కూడా షటిల్ ఆడేందుకు నాగోల్ స్టేడియానికి వెళ్లాడు. అయితే ఆట మధ్యలో ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో మిగతా ఆటగాళ్లు షాక్‌కు గురయ్యారు.

## విద్యను మళ్లీ ప్రారంభించుకోండి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 28 (మహా):** ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల కారణంగా పాఠశాల స్థాయిలోనే చదువును మానివేసినవారికి లేదా పదోతరగతి పూర్తయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొనసాగించలేకపోయినవారికి తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) మళ్లీ చదువుకునే అవకాశాన్ని కల్పిస్తోంది జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వారు రూపొందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.

మహా పత్రిక

# సరిహద్దులో టెన్షన్... టెన్షన్



**మహా భద్రాచలం:** చత్తిస్గడ్, తెలంగాణా సరిహద్దులో టెన్షన్ వాతావరణం నెలకొంది. సోమవారం నుండి మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం అవడంతో భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. భద్రాద్రి ఏజెన్సీ, చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామంలో మావోయిస్టు కరపత్రాలు, బేనర్లు ప్రత్యక్షం అయ్యాయి. సోమవారం నుండి ఆగష్టు 3 వరకూ సంస్మరణ వారోత్సవాలు జరపాలని, ప్రజా ఉద్యమాలు ద్వారా ఆపరేషన్ కగార్ ను ఎదుర్కుందామని మావోలు బేనర్లు లో పిలుపునిచ్చారు. ఒక వైపు భద్రతా బలగాలు కూంబింగ్, మరో వైపు మావోలు తమ ఉనికి కాపాడుకోవడానికి విధ్వంసకర సంఘటనలకు పాల్పడే అవకాశం ఉండటంతో గిరిజన గ్రామాల ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు. ఏ క్షణం లో ఏమి జరుగుతుందో అని గ్రామాలు విడిచి బయటకు రావడంలేదు. ఛత్తిస్ ఘడ్ బీజాపూర్, బస్తర్, నారాయణపూర్ తదితర మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో భద్రతా బలగాలు మోహరించాయి. మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు భగ్నం చేసేందుకు బలగాలు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి. ఎట్టి పరిస్థితిలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించి మావోయిస్టు కేడర్ లో నూతన ఉత్తేజం నింపడానికి నక్సల్స్ ప్లాన్ చేస్తున్నారు. సరిహద్దులలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. అనుమానితులను ప్రశ్నిస్తున్నారు.

# ప్రజా ప్రతినిధులు లాలూచి పడుతున్నారు



**మహా భద్రాచలం:** ఇసుక లారీలవల్ల ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేయాలని, అధికార ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ఇసుక రీచ్ యజమానులతో లాలూచీ పడుతూ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కారం పుల్లయ్య లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక లారీల వల్ల ధ్వంసం అవుతున్న రోడ్లు మరమ్మత్తులు చేయాలని, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడాలని కోరుతూ భద్రాచలం బ్రిడ్జి సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల్లో అధికార,ప్రతిపక్ష పార్టీల నేతల అండ దండలతో నిర్వహిస్తున్న ఇసుకరీచుల కారణంగా నియోజకవర్గంలోని రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయని ఈ సమస్య పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ డి సీత లక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి అజయ్ కుమార్ భూపేంద్ర యు జ్యోతి, బి కుసుమ, ఎస్ డి ఫిరోజ్, నకరికంటి నాగరాజు, డి రాఘవయ్య,కనక శ్రీ,కుంజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వినతులకు స్పందించిన మున్సిపల్ అధికారులు



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకుల నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమా బేగం లు పాల్గొన్నారు. పౌరుల నుంచి వచ్చిన పలు వినతులను స్వీకరించిన మేయర్ , వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలపై ప్రజలు అడిగిన సమస్యలపై సానుకూల స్పందన కనిపించింది. ఈ సందర్భంగా మేయర్ పి నీరజ మాట్లాడుతూ, "నగర పౌరుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి వేదికగా ఉపయోగపడుతోంది. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం," అని తెలిపారు. ప్రజల వినతులు పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# పత్తి మధ్య మునగ నాటండి లాభాలను రెట్టింపు చేసుకోండి



**భద్రాద్రి కొత్తగూడెం, జులై 28 (మహా):** పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పాట్టిని రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు మరియు సలహాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు అన్నారు. అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో మేము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగింది. అలాగే, పత్తితో పాటు మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుంది. అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు. ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరి-ఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే దశకు చేరుతుంది. ఇదే సమయాన్ని ఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చు. ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు . ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలుచేస్తుంది. ఇది మనకు ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతని తెలిపారు. మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం మరియు ఉపాధి రెండింటినీ సాధించవచ్చు. ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ.2 రేటు వచ్చినా దాదాపుగా రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ.10 వరకు రేటు దొరుకుతుంది. మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవు. ఇప్పటికే మన జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19 వేల వరకు లాభం పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు.

# ఖమ్మంలో 100 రోజుల శుభ్రత-అవగాహన చర్యలు

**ఖమ్మం, మహా:** 100 రోజుల కార్యాచరణ కార్యక్రమంలోభాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ విస్తృతంగా శుభ్రత, పర్యావరణ అవగాహన చర్యలు చేపట్టింది. పలు డివిజన్లలో ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతున్నాయి. ప్రధానంగా చేపట్టిన పనుల్లో రోడ్ల శుభ్రత, డ్రైన్ల క్లీనింగ్ , డిసిల్టింగ్, పొలాల్లో పెరిగిన చెట్ల పెంచుల తొలగింపు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల శుభ్రత, నీరు నిలిచిన చోట్ల నుంచి నీటి తొలగింపు ఉన్నాయి. జె సి బి ల సహాయంతో రోడ్లు, డ్రైన్లను శుభ్రం చేయడం, ఆసుపత్రుల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం నిర్వహించడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం ప్రజారోగ్యం కాపాడటం, పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, ఖమ్మం ప్రజల్లో పౌర బాధ్యతను పెంపొందించడమేనని కార్పొరేషన్ అధికారులు తెలిపారు.





# ఎన్టీఆర్ కెనాల్ నీరు విడుదల

**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి నియోజకవర్గంలోని బేతుపల్లి వద్ద ఎన్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూరు మండలంలోని 59 చెరువులకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని, స్వయంగా నీటి విడుదలను ప్రారంభించారు. ఎన్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూరులోని పలు చెరువులకు నీటి అనుసంధానంతో పాటు, సత్తుపల్లి-వేంసూరు మండలాల్లోని రైతులకు పాడిపంటలకు అవసరమైన నీరు పుష్కలంగా అందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కృషికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు స్థానికంగా తనకూ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కెనాల్ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులు త్వరితగతిన ప్రారంభించాలంటూ సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్, పాడిపంటల మట్టిరోడ్డు మార్గాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, నాయకులు చల్లగుల్ల నరసింహారావు, కమల్ పాషా, కిసాన్ అధ్యక్షుడు కంచర్ల రమేష్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.